# ఆత్మఘోష


- పంజాల జగన్నాథం

ఉదయం తలుపు తీస్తూనే వాకిట్లో పడివున్న పేపరు తీసి చదివాడు కళ్లు నులుముకుంటూ ప్రిన్సిపాల్ రాఘవయ్య. ఆశ్చర్యంగా రాఘవయ్య కళ్లు హెడ్‌లైన్స్ వెంట వడివడిగా వెళ్లసాగాయి. "బాసర విహారయాత్రకు వెళ్లిన తొమ్మిది మంది డిగ్రీ విద్యార్థుల ఆచూకీ తెలియడం లేదు." న్యూస్ డిటెయిల్స్‌లోకి వెళ్లాడు. ప్రిన్సిపాల్ అనుమతి లేకుండా, పేరెంట్స్‌ని మభ్యపెట్టి ముప్పై మంది విద్యార్థులు ఒక వ్యాన్, రెండు సుమోల్లో 'కుంతల' వాటర్‌ఫాల్, 'బాసర' సరస్వతీ దేవాలయం విహారయాత్రకు వెళ్లారని, ఒక రోజు అనంతరం రెండు సుమోల్లో ఇరవైఒక్క మంది వాపసు తమ ఊరికి చేరుకున్నారని, తొమ్మిది మంది మాత్రం వ్యాన్‌లో తర్వాత బయలుదేరుతామని రాసి వుంది. "తొమ్మిది మందిలో మూడు ప్రేమజంటలు వున్నట్లు విశ్వసనీయ సమాచారం" అంటూ పత్రికలో పేర్కొన్నారు. ఆ జంటలు స్నేహితుల అండదండలతో పెళ్లి చేసుకోవడానికి వెళ్లారనే వదంతి. రెండు రోజులయినా వాళ్ల ఆచూకీ తెలియరాలేదు. ఆ వార్త టౌనంతా దావాలనంలా వ్యాపించింది.

పేరెంట్స్ ఆందోళన చెందుతున్నారు. మగవాళ్లు ఏలాగో గుండెలు బిగపట్టుకుని కార్లు తీసుకుని అన్వేషణకు బయలుదేరారు. ఆడవాళ్లు రోదిస్తున్నారు. పోలీస్‌స్టేషన్లో కంప్లెయింట్ ఇచ్చారు. వాపసు వచ్చిన విద్యార్థుల సమాచారం ప్రకారం వాళ్లు ఎక్కడికి వెళ్లిందీ, ఎక్కడ బసచేసిందీ తెలుసుకుని, అదే రూట్‌లో కారు తీసుకుని వెదకడానికి బయలుదేరారు. జగిత్యాల, ధర్మపురి, కుంతల, బాసర చుట్టుప్రక్కల అడవుల్లో అంతా గాలించారు. ఎక్కడా వాళ్ల ఆచూకీ దొరకలేదు. నిరాశతో వెనక్కు మళ్లారు. వాళ్ల గుండెల్లో పొంచివున్న బాధ కళ్లల్లో కన్నీరయింది. ఎటూ తోచని పరిస్థితి. ఏ క్షణాన్నయినా వాళ్ల నుండి ఫోను వస్తుందేమోనని ఎదురుచూపు. నిరాశతోనే మరో రోజు గడిచింది.

మరుసటి రోజు ఉదయం మానేరు డ్యామ్‌లో మూడు శవాలు తేలాయని, అవి దరికి చేరినట్లు జాలరుల ద్వారా సమాచారం. శవాలు ఉబ్బాయి. చేపలు ముఖాన్ని, అవయవాల్ని అక్కడక్కడ కొరుక్కుతిన్నాయి. ఆనవాళ్లు పట్టడానికి వీల్లేకుండా ఉన్నాయి. వాళ్లు ధరించిన దుస్తుల్ని బట్టి పోల్చుకోగలిగారు. మిగతా ఆరుగురి ఆచూకీ తెలియరాలేదు. వాళ్లు ఏమయ్యారనే ప్రశ్న అందరి మెదళ్లను తొలుస్తోంది. వాళ్లు ప్రయాణం చేసిన మారుతీ వ్యాన్ జాడ లేదు. ఆ ఆరుగురు వీళ్లని చంపి కెనాల్‌లో పడేసి ఎటైనా పారిపోయారా? ప్రేమజంటలకు పెళ్లి జరిగాక ఆ ఆనంద సమయంలో తప్పతాగి రాత్రి కెనాల్ దారిగుండా ప్రయాణం చేస్తూ డ్రైవింగ్ కంట్రోల్ తప్పి వ్యాన్‌తో సహా అందరూ నిండుగా ప్రవహిస్తున్న కెనాల్‌లో పడిపోయారా!? మరి డ్యామ్‌లో మూడు శవాలు దొరకడమేమిటి? మిగతావి ఏమయినట్టు? పలు ప్రశ్నలు పోలీసులకు సవాళ్లుగా నిలిచాయి.

జగిత్యాల మీదుగా వచ్చే శ్రీరాంసాగర్ కాలువ కరీంనగర్ పట్టణ సమీపంలో లోయర్ మానేరు డ్యామ్‌లో కలుస్తుంది. కొత్తపల్లి గ్రామానికి దగ్గరలో ఓ చోట కెనాల్‌లోకి వ్యాన్ దూసుకుపోయిన ఆనవాళ్లు. కెనాల్‌లో నీరు నిండుగా ప్రవహిస్తోంది. నీటిమట్టం ఎక్కువగా వుండి కెనాల్ లోతుగా వుంది. వ్యాన్‌తో సహా మిగతా ఆరుగురు జలసమాధి అయ్యారా? పోలీసుల సందేహం. అధికారులు, ప్రజాప్రతినిధులు అక్కడికి చేరిన అందరిలో ఉత్కంఠ. కెనాల్‌లో క్రేన్‌తో అన్వేషణ మొదలయింది. రోజంతా వెదికారు. గజఈతగాళ్లతో గాలింపు జరిపించారు. ఫలితం శూన్యం. ఆ రోజు నిరాశగానే ముగిసింది. వాళ్లు బతికివుండి ఎటైనా పారిపోయారా? జలస్థాపితం అయ్యారా? అనిశ్చిత స్థితి, ఆందోళన పేరెంట్స్‌ను వెంటాడుతున్నాయి.



మరుసటి రోజు కెనాల్‌లో నీటిమట్టం తగ్గించి, అదే చోట తీవ్రమైన గాలింపు జరిపారు. శవాలతో సహా వ్యాన్ లభించింది. క్రేన్ సహాయంతో వ్యాన్‌ను ఒడ్డున చేర్చారు. శవాలు దొరికాయన్న వార్త చుట్టుప్రక్కల గ్రామాలకు ఇట్టే పాకిపోయింది. కెనాల్ వద్దకు జనం తండోపతండాలుగా చేరారు. తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. హృదయ విదారకమైన ఆ దృశ్యం అందరి హృదయాలను కలచివేస్తోంది.

విహారయాత్రకు వెళ్లిన విద్యార్థులు విధి వక్రించి విగతజీవులు కావడం పట్టణమంతా విషాదాన్ని నింపింది. విద్యాసంస్థల్లో విషాద ఛాయలు. ఉన్నత విద్యనభ్యసించి వృద్ధాప్యంలో తమను ఆదుకుంటారన్న తల్లిదండ్రులకు వారి మృతి అశనిపాతంగా తగిలింది. ప్రేమ పెళ్లిళ్లు ఇష్టపడని తల్లిదండ్రులే ఈ అఘాయిత్యానికి పాల్పడ్డారా!? తను ప్రేమించిన అమ్మాయి మరొకరిని ఇష్టపడి పెళ్లిచేసుకున్నదన్న దుగ్ధతో, శాడిస్టు ఆలోచనతో వాళ్లలోనే ఎవరయినా ఈ దారుణానికి ఒడిగట్టారా? నేరపరిశోధన శాఖ వారు అన్ని కోణాల్లోంచి ఆలోచిస్తున్నారు. ఒక్కో న్యూస్‌పేపర్ ఒక్కో విధంగా రాస్తోంది. పత్రికల్లోని రకరకాల వార్తలతో జనం కన్‌ఫ్యూజన్‌లో వున్నారు. అంతా మిస్టరీలా వుంది.

పేరెంట్స్‌ని, కళాశాల ప్రిన్సిపాల్‌ని, లెక్చరర్స్‌ని పోలీసులు, పత్రికలవాళ్లు ఇంటరాగేట్ చేశారు. అనేక ప్రశ్నలు గుప్పించారు. వాళ్ల బాధ్యతారాహిత్యాన్ని ఎత్తిచూపారు. విద్యార్థి లోకం దారితప్పడానికి పేరెంట్సే ప్రధాన కారకులంటూ మేధావి వర్గం ధ్వజమెత్తారు. ఎవరికివారే మీరంటే

మీరని నిందించుకుంటున్నారు. ఎస్కేపిస్టులవుతున్నారు. చనిపోయిన విద్యార్థుల పేరెంట్స్ కొందరు ఇందులో ఏదో గూడుపుఠాణి వుందని, నిజాల్ని వెలికితీయాలని పట్టుబట్టారు. పోలీసుశాఖ వాళ్ల ఫిర్యాదు మేరకు పేరెంట్స్ కొందరిని, ప్రిన్సిపాల్‌ని, విహారయాత్రకు వెళ్లిన విద్యార్థుల్ని ఆ సంఘటనకు బాధ్యులుగా చేసి కేసు ఫైల్ చేశారు. కోర్టులో హాజరుపరిచారు.

కోర్టు హాలంతా గంభీరంగా వుంది. ఏవో "గుసగుసలు". బంట్రోతులు, లాయర్లు, జనంతో హాలంతా కిటకిటలాడుతోంది. అందరిలో ఉత్కంఠ. జడ్జిగారు హాలులోకి ప్రవేశించారు. గౌరవసూచకంగా అందరూ నిలబడ్డారు. జడ్జి ధర్మాసనంలో ఆసీనులయ్యారు. మొదటి ముద్దాయిగా విహారయాత్రకు వెళ్లి తిరిగొచ్చిన విద్యార్థి వీరేంద్రతో విచారణ మొదలయ్యింది. భగవద్గీతపై ప్రమాణం చేయించిన అనంతరం పబ్లిక్ ప్రాసిక్యూటర్ గారు వీరేంద్రను విచారించడం ఆరంభించారు.

"మిస్టర్ వీరేంద్రా! పిక్నిక్‌కి వెళ్లిన మీ బృందంలో ప్రేమజంటలు కూడా ఉన్నాయా?"

"ఔను సార్! ప్రేమించుకున్నవాళ్లు ఉన్నారు"

"వాళ్లకు పెళ్లిళ్లు చేయడానికి మీరంతా బాసరకు వెళ్లారా?"

"ఔను! పెళ్లి చేయడానికి వెళ్లాం"

"మరి చేశారా?"

"చేశాం"

"మరి ఈ విషయం వాళ్ల పేరెంట్స్‌కి తెలిపారా?"

"తెలుపలేదు"

"విహారయాత్రకు వెళ్లడానికి మీరు మీ కాలేజి ప్రిన్సిపాల్ అనుమతి తీసుకున్నారా?"

"తీసుకోలేదు"

"పెళ్లిళ్లు జరిగాక తిరుగు ప్రయాణంలో ఆ సందర్భాన్ని పురస్కరించుకుని మద్యం సేవించారా?"

"సేవించాం"

"మీరు గ్రాడ్యుయేషన్ చదువుతున్నారు. మానసిక పరిణతి చెందిన మీరు ఎప్పుడైనా ఒక్క క్షణం మీ తల్లిదండ్రులు, ఈ సమాజం గురించి ఆలోచించారా?"

"ఏమిటి సార్ ఆలోచించేది! ఈ స్పీడ్ లైఫ్‌లో ఎవరి గురించి ఎవరు పట్టించుకుంటున్నారు సార్! సమాజం గురించి ఆలోచించే వారెందరు సార్! వైన్‌షాపులు, బార్ అండ్ రెస్టారెంట్లు, పబ్‌లు, డిస్కోథెక్‌లు యథేచ్ఛగా ఓవైపు కొనసాగుతూ వుంటే మద్యపానంలో మునుగుతూ, తేలుతూ ఎందరు తమ జీవితాల్ని నాశనం చేసుకుంటున్నారో మేధావి వర్గం ఆలోచిస్తోందా! ఎక్కడో మారుమూల గ్రామాల్లో మహిళలు మొదలుపెట్టిన మద్యపాన నిషేధ ఉద్యమం ఫలితం ఏమయింది? కీ.శే. వావిలాల గోపాలకృష్ణయ్య లాంటి మహానుభావుల చేయూతతో సాగిన ఉద్యమం ఎలా నీరుగారిపోయింది? ఎవరు సార్! ఈ వ్యవస్థ గురించి పట్టించుకుంటున్నది?"

"ఇక నువ్వు వెళ్లొచ్చు" అంటూ ప్రాసిక్యూటర్ రెండవ ముద్దాయి విచారణకు సిద్ధమయ్యారు.

కోర్టు బంట్రోతు "దాస్యం నిరంజన్‌రావ్"

## హైకూలు

మనిషి లేడు
కడలంత జ్ఞాపకం
మిగిలివుంది

◆ ◆ ◆

భారీ వర్షాలు
సైకిల్ పడవపై
ప్రయాణం హాయి

◆ ◆ ◆

చాకిరేవులో
వీపు వాచిపోతోంది
రాతి బండకి

◆ ◆ ◆

భూమి పొత్తంపై
మేఘం చేసే సంతకం
కురిసే వాన

◆ ◆ ◆

పరస్త్రీ తీవి
అదేపనిగా చూస్తే
కళ్లు పోతాయి

– మాధవీ సనారా

అంటూ బిగ్గరగా మూడుసార్లు పిలిచాడు. దాస్యం నిరంజన్‌రావు అనే పేరెంట్ విచారణ కోసం బోనెక్కాడు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ విచారణ ప్రారంభించారు.

"దాస్యం నిరంజన్‌రావు అంటే మీరేనా?"

"జెను సార్! నేనే."

"నిరంజన్‌రావు గారూ! యువత ఇలా తయారుకావడానికి పేరెంట్‌గా మీ బాధ్యత ఏమైనా వుందా?"

"ప్రాసిక్యూటర్ గారూ! పేరెంట్ బాధ్యత ఉంటుంది. కానీ అది కొంతమేరకే. వ్యవస్థలోని లోపభూయిష్ట విధానాలు వాళ్లని ఎక్కువ చెడగొడుతున్నాయి. తల్లిదండ్రులు చిన్నప్పటి నుండే పిల్లల క్రమశిక్షణ పట్ల శ్రద్ధ వహించాలి. పెరిగేకొద్దీ వాళ్ల నడవడిక పట్ల, వాళ్ల కదలికల పట్ల దృష్టి సారించాలి. వాళ్ల ఆలోచనలకి ప్రాధాన్యత ఇస్తూనే అందులోని లోపాల్ని సరిదిద్దాలి. కొందరయితే పిల్లలకు మితిమీరిన స్వేచ్ఛనిచ్చి వాళ్లు చెడిపోవడానికి కారణమవుతున్నారు. యువత సినీ మాయాలోకంలో పడి నిర్వీర్యమైపోతోంది. ఎన్నో దారుణాలు కూడా జరుగుతున్నాయి. ఇందుకు బాధ్యత ఆ సమాజంలో నివసిస్తున్న మనందరిది కాదా? ఆరోగ్యకరమైన సమాజ స్థాపన కోసం పరితపించే ప్రతి పౌరుడిదీ అవుతుంది."

''ఓకే! నిరంజన్‌రావుగారూ... ఇక మీరెళ్లొచ్చు."

విచారణ ఉత్కంఠభరితంగా సాగుతోంది. చివరి ముద్దాయిగా బంట్రోతు పిలుపుతో ప్రిన్సిపాల్ రాఘవయ్య బోనులో ప్రవేశించారు. ఆయన ప్రవేశంతో హాలంతా "గుసగుసలు" మొదలయ్యాయి. "ఆర్డర్.. ఆర్డర్.." అంటూ జడ్జిగారి ఆదేశాలతో సద్దుమణిగింది. రాఘవయ్యచే భగవద్గీతపై ప్రమాణం చేయించాక విచారణ ఆరంభమయింది.

''రాఘవయ్యగారూ! మీ విద్యార్థులు విహారయాత్రకు వెళ్లడానికి మీ అనుమతి పొందారా?" ప్రాసిక్యూటర్ ప్రశ్న.

''ప్రాసిక్యూటర్ గారూ! విద్యార్థులు విహారయాత్రకు వెళ్లడానికి పర్మిషన్ గురించి నన్నడిగారు. ఎగ్జామ్స్ దగ్గరలో వున్న కారణంగా అనుమతి ఇవ్వలేదు."

"మరి వాళ్లు ఎలా వెళ్లారు?"

"వాళ్లు డేస్కాలర్స్. విహారయాత్రకు ఆదివారం బయలుదేరారు. ఆ విషయం మాకెలా తెలుస్తుంది? ఇందులో మా ప్రమేయం ఎంతవరకు ఉంటుంది సార్!"

"భావిభారత పౌరుల్ని తీర్చిదిద్దే పవిత్రమైన విద్యాలయానికి ప్రధానాచార్యులుగా వున్న మీరు ఇలా మాట్లాడవచ్చా? ఇందులో మీ నైతిక బాధ్యత లేదంటారా?'' ప్రాసిక్యూటర్ సూటిగా ప్రశ్నించారు.

"తప్పకుండా ఉంది. ఈ సమాజంలో జీవిస్తున్న మనందరం నైతిక బాధ్యత వహించాల్సిన అవసరం వుంది. యువత పెడదోవ పట్టడానికి మీడియా, టి.వి. సంస్కృతి, పరిసరాలు ఇలా ఎన్నో కారణమవుతున్నాయి. లోపభూయిష్టంగా మారిన వ్యవస్థలో ఎన్నో దుష్పరిణామాలు సంభవిస్తున్నాయి. యువత జీవితాలు సంక్షోభంలో గిలగిలా కొట్టుకుంటున్నాయి. కన్నవాళ్లకు కన్నీరే మిగులుతుంది.

ఒకప్పటి విద్యాలయాలు విద్యతోపాటు క్రమశిక్షణ, జ్ఞానం, సంస్కారం, సంస్కృతి అంకితభావంతో నేర్పేవి. విద్యార్థులు కూడా అంతే శ్రద్ధతో నేర్చుకునేవారు. వాళ్లు ఏ కార్యక్రమం చేపట్టాలన్నా అధ్యాపకుల సలహా తీసుకునేవారు. గురువుల పట్ల మర్యాదగా మెదిలేవారు. అప్పట్లో గురువుకి, విద్యార్థికి మధ్య అలాంటి అవినాభావ సంబంధముండేది. ఆ రోజుల్లో వాళ్లు సామాజిక ప్రయోజనాల్ని ఆశించి ఎన్నో నిర్మాణాత్మక కార్యక్రమాల్ని చేపట్టేవారు.

జనరేషన్ మారింది. మాస్ మీడియాతో నేటి యువతరం విషపూరితమవుతోంది. విదేశీ సంస్కృతికి బానిసలవుతున్నారు. సినీలోకం గురించి ఆలోచిస్తే ప్రేమ సినిమాల ప్రభావం అపుడే సమాజంలోకి అడుగుపెడుతోన్న సున్నితమైన యువ హృదయాలపై ఎంతో

ప్రభావాన్ని చూపిస్తున్నాయి. వాస్తవికతకు సంబంధం లేని ప్రేమ... పరస్పరం విశ్వాసం లేని ప్రేమ... అట్టేకాలం నిలబడదు. ప్రేమ పేరుతో జరిగే అకృత్యాలను సామూహికంగా అందరూ ఖండించాలి. ఆలోచనల్లో పరిణతి లేకుండా, అవగాహనారహితంగా 'ప్రేమ' అనే పేరుతో యువత తమ జీవితాల్ని నాశనం చేసుకుంటున్నారు. ప్రేమ ఫలించాలంటే ఇద్దరి మధ్య మంచి అవగాహన, గొప్ప మానవ సంబంధముండాలి. వారి ప్రేమ స్వచ్ఛమయినదే అయితే తల్లిదండ్రుల్ని ఒప్పించి పెళ్లి చేసుకోవాలి. కాలేజీ వయస్సులో చదువే సర్వస్వం కావాలి. ఆ తర్వాతే ప్రేమ... పెళ్లి... ఇదొక సామాజిక సమస్య. ఎంతోమంది తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న సమస్య."

కోర్టు హాలంతా నిశ్శబ్దంగా, గంభీరంగా వుంది. జడ్జి, లాయర్లు, ఆఫీసు సిబ్బంది, జనం అంతా చెవులు రిక్కించి శ్రద్ధగా ఆలకిస్తున్నారు ప్రిన్సిపాల్ రాఘవయ్య మాటల్ని. ఆయన మాటలు ఎంతో ఆవేదనతో గంభీరంగా గంగా ప్రవాహంలా సాగిపోతున్నాయి.

"మిలార్డ్! మీరు పర్మిషన్ ఇస్తే ఇంకొంత

## ఏమండోయ్! చిన్న మాట...

పత్రిక గెటప్, కథలు, కవితలు వగైనా అన్నీ బానే వుంటున్నాయి గాని వెల విషయంలో మాత్రం కొందరికి అభ్యంతరాలు వున్నాయి. ఎందరు చెప్పినా మన మాసపత్రిక సంవత్సర చందా గాని, విడిప్రతి వెల గాని పెంచే ఉద్దేశం ప్రస్తుతానికి లేదు. ఈ విషయంలో కొందరి అభిప్రాయంతో ఏకీభవించలేక పోతున్నందుకు క్షమించాలి. ఎప్పటిలాగే పది సాధారణ సంచికలు, రెండు ప్రత్యేక సంచికలు రూ.60/- (అక్షరాలా అరవై రూపాయలు మాత్రమే). పైగా ప్యాకింగూ, పోస్టేజి లాంటి బరువు బాధ్యతలు మేమే వహించి, సకాలంలో పత్రిక మీకు అందేలా చూస్తాం. మీరు చేయవలసిందల్లా- కరెంటు బిల్లూ, ఫోను బిల్లూ సకాలంలో ఎట్లా చెల్లిస్తారో అలాగే ఏడాదికి ఒకసారి మనియార్డరు లేదా డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పైన చెప్పిన అరవై రూపాయలూ పంపండి. అర్థశాస్త్రంలో చెప్పినట్టుగాః **చందా పత్రికానయమ్ నహినహి బద్ధకేషు సెండోః మనియార్డరో డ్రాఫ్టో తథ్యమ్॥**
ఏదైనా బద్ధకించవచ్చు గాని, పత్రిక చందా చెల్లించడానికి బద్ధకించరాదని దీని భావము. కనుక పెద్దల మాట పాటించండి. తర్వాత శ్లోకంలో 'ఉత్తముడైనవాడు తమ మిత్రులచేత కూడా పత్రికకు చందా చెల్లింపజేస్తాడని' వుంది. పెద్దలమాట పెడచెవిన పెట్టడం మీ నిఘంటువులోనే లేదు. మాకు తెలియదా?

**చిరునామాః**

**పత్రిక**
**మన మాసపత్రిక**
ప్లాట్ నెం.103, రోడ్ నెం.71,
నవనిర్మాణ్ నగర్, జూబ్లీహిల్స్, హైదరాబాద్-500 033

సమాచారాన్ని మీ ముందు ఉంచదలుచుకున్నాను" ప్రిన్సిపాల్ అభ్యర్థన.

"ప్రొసీడ్" అంటూ జడ్జి అనుమతించారు.

"సార్! సకల కళల సమాహారమైన నేటి సినిమా సమాజంలో కీలకమైన భూమికను పోషిస్తోంది. సినిమా, టి.వి., ఇంటర్నెట్‌లు బలమైన ప్రచార సాధనాలుగా రూపొందాయి. అవి విదేశీ సంస్కృతితోపాటు హత్యలు, మానభంగాలు, దోపిడీలు మొదలగు అనేకం నేర సంబంధమైనవి చూపిస్తూ యువతరాన్ని ప్రేరేపితం చేస్తున్నాయి. నేడు సినిమా ఒక మహత్తర శక్తిగా మారింది. 'ఎర్ర గులాబీ' సినిమా చూసి ఒక ప్రేమికుడు తన ప్రేయసిని హత్య చేసి సమాధి చేసి, దానిపై ఎర్ర గులాబీ మొక్కను నాటాడనే సంఘటనను పేపర్లో చదివే వుంటాం. ఇలాంటివెన్నో అకృత్యాలు సినిమా ఫక్కీలోనే జరుగుతున్నాయి. 'ప్రజలు చూస్తున్నారు... మేం తీస్తున్నాం' అని నిర్మాతలు, 'నిర్మాతలు తీస్తున్నారు... మేం చూస్తున్నాం' అని జనం పరస్పరం ఆరోపించుకుంటున్నారే తప్ప బాధ్యతగా ఎవరూ ఆలోచించడం లేదు.

కాలేజీల్లో విద్యార్థులకు వేరే పని లేనట్టు- గేటు పక్కన నిలబడి విద్యార్థినులను ఏడిపించడం, ప్రేమ లేనిదే బతుకే లేనట్లు, ప్రేమించని జీవితం వ్యర్థం అన్నట్లు చిత్రాల్లో చూపిస్తున్నారు. ఇక అమ్మాయిల వస్త్రధారణ వేరే చెప్పనక్కరలేదు. అమ్మాయికి బాయ్‌ఫ్రెండ్ ఉండడం అవసరమని అదొక క్వాలిఫికేషన్‌గా చూపిస్తున్నారు. కాలేజీలో అమ్మాయి, అబ్బాయి ప్రేమించుకున్నట్లు, పరస్పరం త్యాగాలు చేసుకున్నట్లు, వారికి విద్యార్థులు, అధ్యాపకులు సహకరించినట్లు వగైరా... వగైరా... చూపిస్తూ యువతను భ్రమల్లో పడేస్తున్నారు. ఇక అధ్యాపకుల పాత్ర వేరే చెప్పనక్కరలేదు. తల్లిదండ్రుల తర్వాత అంతటి సమున్నత స్థానం వున్న గురువులను హాస్యగాళ్ళుగాను, దద్దమ్మలుగాను చిత్రీకరిస్తున్నారు. ఫలితంగా గురుశిష్యుల మధ్య అగాథం ఏర్పడుతోంది. కష్టపడి చదివే విద్యార్థుల గురించి గానీ, బోధన గురించి పరితపించే లెక్చరర్ల గురించి గానీ, క్రమశిక్షణ కొరకు పాటుపడే ప్రిన్సిపాళ్ల గురించి గానీ చూపరు.

యువతీయువకులు ప్రేమించుకోవడం తప్పు అనడం లేదు. కానీ 'మానసిక పరిపక్వత చెందని వీళ్ల ప్రేమ ఏ దరికి చేరుతుంది?' అనేదే మనమంతా ఆలోచించాల్సిన విషయం" అంటూ ప్రిన్సిపాల్ రాఘవయ్య యువత పట్ల తన హృదయ వేదనని జడ్జి ముందు ఆవిష్కరించాడు.

విద్యార్థి లోకంలో ప్రిన్సిపాల్ రాఘవయ్యకు మంచి పేరుంది. ఆయన ఆదర్శమూర్తి. ఉన్నతాశయాల వెంట సాగిన మహోన్నత వ్యక్తి. ఇరవై నాలుగు సంవత్సరాలు 'విద్యాబోధనే' అసిధారావ్రతంలా సాగించిన ఒక సుదీర్ఘ ప్రస్థానం ఆయనది. ఆయన ప్రసంగ పాఠాలు ఎందరికో జీవన మార్గాలు మరెందరికో వెలుగురేఖలు అయ్యాయి. గురువు అనే పదానికి ఆయన వ్యక్తిత్వమే ఒక నిర్వచనం... నిలువెత్తు సాక్ష్యం... వృత్తిపై నిబద్ధత... సామాజిక సేవా చింతన... ఉద్యోగ బాధ్యతల్లో అహర్నిశలు మమేకమై శ్రమించే ఆయన తత్త్వం వృత్తికే ఆదర్శం. ఆవేదనాభరితంగా సాగిన రాఘవయ్య ప్రసంగం, వినమ్రంగా కనిపించే ఆయన రూపం అందరి హృదయాల్ని తట్టింది.

కోర్టు హాలంతా గంభీరంగా మారిపోయింది- ఉధృత వర్షానంతరం వాతావరణంలో నెలకొనే ప్రశాంతతలా. జనంలో భారమైన నిట్టూర్పులు...

జడ్జి హాలంతా ఒకమారు కలియజూశారు. గొంతు సవరించుకుని "రాఘవయ్య తన ఆవేదనాపూరిత ప్రసంగంలో వెలిబుచ్చిన అభిప్రాయాలు, సలహాలు, సూచనలు సమాజాన్ని ఆలోచింపజేసేవిగా వున్నాయి. మనందరం పాటించాల్సిన అవసరం వుంది. రాఘవయ్య ఆత్మఘోష ఏ ఒక్కరిదో కాదు, ఎంతోమంది తల్లిదండ్రుల ఆత్మఘోష. యువత తప్పుదారి పట్టడానికి కారణం భ్రష్టుపట్టిన ఈ వ్యవస్థే. దాన్ని బాగుచెయ్యాల్సిన బాధ్యత మనందరిదీ" అంటూ మొహానికి పట్టిన చెమటను తుడుచుకుంటూ జడ్జి కోర్టు హాలు నుండి నిష్క్రమించారు.

●